RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



## తెలంగాణలో రోహిత్ వేముల చట్టం రేవంత్‌కు రాహుల్ లేఖ

తెలంగాణలో వేముల రోహిత్ చట్టాన్ని అమలు చేయాలని రాహుల్ గాంధీ లేఖలో కోరారు. ఇప్పటికే కర్నాటకసిఎం సిద్ధరమాయ్యకు కూడా ఇదే తరహాలో రాహుల్ లేఖ రాశారు. అయితే రోహిత్ చట్టంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు

2లో



2లో

## జాడలేని ఫుడ్ సేఫ్టీ అధికారులు


శుభ్రత పాటించని బేకరీలు.

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 3. సంచిక :222 మంగళవారం 22 ఏప్రిల్ 2025 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in

## చిన్న పిల్లల అక్రమ రవాణాపై సుప్రీం ఆగ్రహం

ఆచూకీ లేకుండా పోయిన పిల్లలను కనిపెట్టండి

ఢిల్లీ పోలీసులకు సుప్రీం ఆదేశాలు



2లో..

# కొత్త ప్రపంచాన్ని నిర్మిద్దాం



- ఒసాకాలో వరల్డ్ ఎక్స్‌పోలో పాల్గొన్న సీఎం బృందం
- ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్
- ఒసాకా ఎక్స్ పోలో తెలంగాణ పెవిలియన్
- పెవిలియన్‌లో భారత రైజింగ్ బృందం

**జపాన్‌లోని ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్‌పోలో సీఎం రేవంత్‌రెడ్డి కలిసి పనిచేద్దామంటూ జపాన్ పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్ ఆహ్వానం తెలంగాణలో పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయని వెల్లడి**

**హైదరాబాద్,మనసాక్షి:** జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్ పోలో తెలంగాణ రాష్ట్రం తన ప్రత్యేకమైన పెవిలియన్‌ను ఘనంగా ప్రారంభించింది. కిటాక్యూషు నుంచి ఒసాకా చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం భారత పెవిలియన్లో అడుగుపెట్టింది. భారత పెవిలియన్లో ప్రత్యేకంగా ఏర్పాటు- చేసిన తెలంగాణ జోన్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు,



ఐటీ- పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు. ??ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఒసాకో ఎక్స్ పో నిర్వహిస్తారు. ఒసాకో ఎక్స్ పోలో పాల్గొన్న మన దేశంలోని తొలి రాష్ట్రం తెలంగాణ కావటం విశేషం. ఒసాకా ఎక్స్ పో వేదికపై తెలంగాణ తన వైవిధ్యమైన సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంప్రదాయ కళలు మరియు పర్యాటక ఆకర్షణలను ప్రపంచం నలుమూలాల నుంచి వచ్చే సందర్శకులకు చాటిచెప్పనుంది. తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలు ఏర్పాటు- చేశారు. ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు-, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ అడుగులు వేస్తోంది.



2లో..

## చైనా,అమెరికాల మధ్య సుంకాల వార్

భారీగా పెరిగిన బంగారం ధరలు

లక్ష మార్క్‌ను దాటిన తులం ధర



## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్ 8మంది మావోయిస్టుల మృతి

**రాంచీ,మనసాక్షి:** జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో 8మంది మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు. సోమవారం తెల్లవారుజామున బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నరన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్
(కోబ్రా) దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 5.30 గంటల సమయంలో లుగు కొండల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరిగాయి. పోలీసుల కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చనిపోయారని సీఆర్‌పీఎఫ్ అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలంలో ఎస్‌ఎల్‌ఆర్, ఇన్సాస్ రైఫిళ్లతోపాటు- భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ప్రాంతంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని వెల్లడించారు. కాగా, ఈ నెల 14న జార్ఖండ్‌లోని పశ్చిమ సింఘ్‌భమ్ జిల్లాలో 11 మావోయిస్టు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా బాక్రబేదా అటవీ ప్రాంతంలో రెండు ఐఈడీలను గుర్తించారు. వాటిని బాంబు స్క్వాడ్ సిబ్బంది నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే.

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల

సంతాపం తెలిపిన ప్రపంచనేతలు


ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సిఎంల సంతాపం

2లో..



## తెలుగు రాష్ట్రాల జడ్జీల బదిలీ

మనసాక్షి:ఏపీ, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీ జరిగింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేందర్ మద్రాస్ హైకోర్టుకు.. జస్టిస్ పి.శ్రీసుధ కర్ణాటకహైకోర్టుకు బదిలీ అయ్యారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు.



# తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం

**కెసిఆర్‌కు, కార్యకర్తలకు మధ్య వారధిగా ఉంటా ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులున్నా సున్నా ఎమ్మెల్సీ కవిత వెల్లడి**

తెలంగాణకు గులాబీ జెండా శ్రీరామరక్ష అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కదం తొక్కాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



2లో



2లో

## కొనుగోలు కేంద్రాలలో దాన్యపు రాశులు

లారీల కోసం రైతుల ఎదురుచూపు

వర్షం సూచనతో రైతుల్లో ఆందోళన

# భారత్ చేరుకున్న జెడి వాన్స్

## ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం

**న్యూఢిల్లీ,మనసాక్షి:**భారత పర్యటనకు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఢిల్లీ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఇరునేతల మధ్య వాణిజ్యం, సుంకాలు, ప్రాంతీయ భద్రతతోపాటు పలు ద్వైపాక్షిక అంశాలు చర్చకు రానున్నట్లు- సమాచారం. అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జేడీ వాన్స్ భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఆయన వెంట భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో పాటు- ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఉన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలో దిగిన జేడీ వాన్స్ దంపతులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాన్స్ పిల్లలు మీడియా దృష్టిని ఆకర్షించారు. కుమారులు ఇవాన్, వివేక్, కుమార్తె మిరాబెల్ భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కన్పించారు. అనంతరం వారు ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. భేటీ అనంతరం వాన్స్ దంపతులు, అమెరికా అధికారులకు ప్రధాని మోదీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ట్రంప్ టారిఫ్ దూకుడు వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.





2లో

## భూ భారతితో ప్రతి రైతుకు న్యాయం


చందంపేట లో భూ భారతి అవగాహన సదస్సు

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

# జాడలేని ఫుడ్ సేఫ్టీ అధికారులు

**కొడంగల్, ఏప్రిల్ 21, మన సాక్షి :**

హెూటళ్లు, బేకరీలలో పరిశుభ్రత పాటించడం లేదు. ఫుడ్ సేఫ్టీ అధికారుల అడ్రస్ లేకుండా పోయింది. పరిశుభ్రత గురించి అడిగినా.. బేకరీల యజమానులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. ఇది కొడంగల్ నియోజకవర్గం లోని దౌలతాబాద్ మండల లో పరిస్థితి. కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఓ స్వీట్ హౌస్ లో అక్కడ ఉంచిన పదార్థాలలో ఈగలు గుమ్మిగా ఉండటాన్ని గమనించిన కస్టమర్లు స్వీట్ హౌస్ యజమానిని అడిగితే మేము ఏం చేయాలి వచ్చినవేమో అని వాటిని ఏం చేయాలని



నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. వీళ్ళు చేసే నిర్లక్ష్యం వల్ల అనారోగ్యాలపాలు అవుతామని కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుత కాలంలో చిరుతిండ్లకు అలవాటుపడ్డ కస్టమర్లను అలుసుగా చేసుకొని ఎక్కడపడితే అక్కడ బేకరీలు గాని దాబాలు గాని రెస్టారెంట్లు గాని వెలుస్తున్నాయి. వాటిలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడ కూడా చెకింగ్ చేయడం లేదు అని అంటున్నారు. నీరు తాగడానికి కూడా జగ్గులలో కనిపిస్తున్నది. నాచు నీరు తాగే జగ్గులో ఉన్న నాచు ఉంటుంది. కస్టమర్లు ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇలాంటి వాటి పైన స్పందించి తనిఖీలు చేయాలని కోరుకుంటున్నారు.

# భూ భారతితో ప్రతి రైతుకు న్యాయం

**దేవరకొండ, ఏప్రిల్ 21, మనసాక్షి :**



భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసుకొచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి-2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా, చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని ,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన



చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి- లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సమావేశానికి అధ్యక్షత శాసనసభ్యులు బాలునాయక్ వహించగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి 100 సంవత్సరాలు పనికొచ్చేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, చందంపేట మండలంలోని పలు గ్రామాలలో అటవీ భూములకు పట్టాలిచ్చారని, అయితే గడచిన పదేళ్లలో రైతులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారని, వీటన్నిటికీ ఎంజాయ్ మెంట్ సర్వే చేసి నిజమైన హక్కుదారులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే డి ఫారెస్ట్ అసైన్డ్ భూముల సమస్యలు ఉన్నాయని, తిరుమలగిరి సాగర్ లాగే చందం పేట మండలాన్ని పైలెట్ మండలంగా తీసుకొని ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్నందున అదనపు కోటా కింద ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయడంతో పాటు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నియోజకవర్గంలోని భూములకు సాగునీటి తీసుకొస్తామన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,దేవరకొండ అదనపు ఎస్ పి మౌనిక, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# కొనుగోలు కేంద్రాలలో దాన్యపు రాశులు



**పెన్ పహాడ్, ఏప్రిల్ 21, మనసాక్షి:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం రాశులు కనిపిస్తున్నా యి. కొనుగోళ్లు ఆలస్యంగా కావడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షపు సూచనతో మరింత ఆందోళన చెందుతున్నారు. సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలోని పలు గ్రామాలలో దాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని రైతులకు పేర్కొంటున్నారు. పెన్పహాడ్ మండలంలోని అనంతారం, నారాయణగూడెం పీఏసీఎస్ కేంద్రాల్లో సుమారు 8,900 బస్తాలు కాంటాలు వేయగా 5,980 బస్తాలు లారీల ద్వారా చింతలపాలెం శివసుబ్రమణ్యేశ్వర మిల్లు, కోదాడలోని శ్రీ వెంకటలక్ష్మి మిల్లు, ఎఫ్సీఐకు రవాణా చేశారు. అలాగే అనాజీపురంలో 1,355 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా ఇప్పటివరకు ఐదు లారీల ద్వారా ఇదే మిల్లులకు రవాణా చేశారు. ఇందులో రెండు లారీలు దిగుమతి కాలేదు. నేటికి వారం రోజులకు చేరుకుంది. లారీలు వస్తాయన్న ఆలోచనలో నిర్వాహకులు వేల బస్తాలు కాంటాలు వేయగా ట్రాన్స్పోర్టు కోసం ఎదురు చూస్తున్నాయి. కాంటాలు కాక ధాన్యం రాశులు కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా దర్శనం ఇస్తున్నాయి.

**వర్ష సూచనతో ఆందోళనలో రైతులు**

మరోపక్క వాతావరణ శాఖ వర్ష సూచనల నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే వందల సంఖ్యలో ధాన్యం రాశులు ఉన్నాయి. చినుకులు పడితే తడవకుండా ధాన్యాన్ని కాపాడుకోవడం ఎట్లా, అమ్ముకోవడం ఎట్లా అని రైతులు వాపోతున్నారు. సంచులు తూకం వేసుకునే వరకే తమ పని అన్నట్లుగా వ్యవహారం తయారైంది. కొనుగోళ్ల ప్రారంభంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఇక మునుముందు ఎట్లా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ధాన్యం తీసుకొచ్చి 20 రోజులు అయిందిఅనంతారం గ్రామంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి 20 రోజులు దాటింది. 5 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని వరి సాగు చేశా. 10 రోజులు ధాన్యాన్ని బాగా ఎండబెట్టిన. ధాన్యం కాంటాలు వేసి మూడు రోజులు అవుతుంది. ఇప్పటి వరకు లారీలో లోడింగ్ కాలేదు. లారీలో బస్తాలు వేసేంత వరకు రైతుదే బాధ్యత అంటున్నారని అనంతారం గ్రామ రైతు గండికోట నాగయ్య వాపోయారు.

# తెలంగాణను
## కాపాడుకోవడమే మన లక్ష్యం

ఖమ్మం: తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో కార్యకర్తల సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని, ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యకర్తలను కాపాడు కోవడాన్ని బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్గా నిలబెట్టిన ఘనత కేసీఆర్ది అని ఎమ్మెల్సీ కవిత కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకండ్ కూడా విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ
ఉద్యమం పుట్టిందే ఖమ్మం జిల్లా నుంచి అని చెప్పారు. 1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్లో చేరిన ద్రోహి అని విమర్శించారు. భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. అలాంటి ద్రోహులను చాలామందిని చూశామని.. కుట్రలను చూశామన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా మూడు పైసలు తేలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. మన కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విపరీతమైన అబద్దాలు చెబుతున్నారని తెలిపారు. 2004లో చచ్చిన పీనుగులా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. 2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లు ప్రజలను ఏడిపించిందని అన్నారు. వందలాది మంది బిడ్డలను పొట్టనపెట్టు-కొని తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదని అన్నారు. లక్షా 60 వేల కోట్లకుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని తెలిపారు. తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే చెప్పబోమని అంటు-న్నారని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 40 వేల కోట్ల విలువైన భూములను 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు- పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణమాఫీ చేశామని మంత్రులు చెబుతున్నారు కానీ ఇప్పటికీ 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదు, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని పేర్కొన్నారు. మరి ఈ 10 వేల కోట్లు- ఎక్కడ పోయినట్లు- అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు. ప్రస్తుత పాలకులు చూడటానికి తెలంగాణ వ్యక్తుల్లా ఉంటారు... కానీ పనిచేసేది తెలంగాణకు వ్యతిరేకంగా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు చెప్పింది.. లేనిపోని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు.

# చిన్న పిల్లల అక్రమ రవాణాపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఏరియాలో ఇటీవల అదృశ్యమైన ఆరుగురు పిల్లలను రక్షించాలని ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా పిల్లల అక్రమ రవాణా పై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడేవారిని చట్టం ముందు నిలబెట్టాలని, అలాంటి ముఠాలు ఈ సమాజానికి ఎంతో ప్రమాదకరమని హెచ్చరించింది.
నవజాత శిశువులను లక్షల రూపాయలకు అమ్ముతున్నట్లు- వచ్చిన వార్తలపై జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్ మాధవన్లతో కూడిన సుప్రీం ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టింది. 'ఆ ఆరుగురు చిన్నారుల ఆచూకీని గుర్తించండి. పిల్లలను అమ్ముతున్న, కొంటున్న వారిని చట్టం ముందు నిలబెట్టండి. వారందరూ నిందితులే. వారంతా సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించారు' అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిల్లల అక్రమంగా రవాణా చేసేవాళ్లు హంతకులకంటే ప్రమాదకరమని జస్టిస్ పార్థివాలా అన్నారు. 'ఎవరైనా ఒక వ్యక్తిని హత్య చేస్తే దాని వెనుక పలు కారణాలు, ఉద్దేశాలు ఉంటాయి. ఆ తర్వాత అతడు మరో హత్య చేయకపోవచ్చు. కానీ పిల్లలను కిడ్నాప్ చేసి అమ్మేవారు ఆ నేరాలకు మళ్లీమళ్లీ పాల్పడుతున్నారు. వారు ఈ సమాజానికి హంతకుల కంటే ప్రమాదకరమైనవారు' అని సుప్రీంకోర్టు ఆందోళన వెలిబుచ్చింది. ఢిల్లీలో పిల్లల అక్రమ రవాణా రాకెట్ వెనుకున్న కీలక సూత్రధారిని వెంటనే పట్టు-కోవాలని పోలీసులను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో చిన్నారులను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు విక్రయిస్తున్నారని, దీని వెనుక ఒక పెద్ద ముఠా పనిచేస్తున్నట్లు- వార్తలు వస్తున్నాయని పేర్కొంది. ఈ సందర్భంగా పోలీసులు.. కొందరు పిల్లలను ఎవరూ కిడ్నాప్ చేయడం లేదని, తల్లిదండ్రులే విక్రయిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దాంతో పిల్లలు దొరికినా ఎవరైనా తల్లిదండ్రులు వారిని తిరిగి తీసుకోవడానికి తల్లిదండ్రులు సిద్ధంగా లేకపోతే.. ప్రభుత్వమే వారి బాధ్యత తీసుకోవాలని కోర్టు సూచించింది. ప్రతి ఏడాది దాదాపుగా రెండు వేల మంది పిల్లల అక్రమ రవాణా కేసులు వెలుగులోకి వస్తున్నాయని జాతీయ -క్రై-మ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

# 23న టెన్త్ ఫలితాల విడుదల

**విజయవాడ:** పదవ తరగతి పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 23వ తేదీన ఈ పరీక్ష ఫలితాలు విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు వెల్లడించారు. సోమవారం విజయవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అధికారిక వెబ్ సైట్, వాట్సాప్, లీప్ యాప్లలో ఫలితాలు చూసుకోవచ్చని వివరించారు. మార్చి 2025, ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల ఫలితాలు, ఓపెన్ స్కూల్ పదో తరగతితోపాటు- ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేస్తామని చెప్పారు. ఆ రోజు ఉదయం 10.00 గంటలకు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఫలితాలను అధికారిక మొబైల్ యాప్లలో అందుబాటు-లో ఉంటాయని పేర్కొన్నారు.

# చైనా,అమెరికాల మధ్య సుంకాల వార్



న్యూఢిల్లీ: బంగారం కొనుగోలు సామాన్యులకు మరింత కష్టతరంగా మారనుంది. మార్కెట్ వర్గాల అంచనాల మేరకు రోజురోజుకి బంగారం ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా బంగారం ధరకి మరోసారి రెక్కలు వచ్చాయి. 10 గ్రాముల బంగారం ధర పన్నులతో కలిసి అక్షరాల లక్ష రూపాయిలను తాకింది. సోమవారం ఒక్కరోజే బంగారం రూ.2,350 పెరిగింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం వల్ల బంగారం ధరలు పెరిగిపోయాయి. దీంతో డాలర్ బలహీనపడి.. మదుపర్లు బంగారంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం సోమవారం 3,405 డాలర్లకు చేరింది. దీన్ని అనుసరించి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు 24 క్యారెట్ల బంగారం రూ.1,00,016కు చేరింది. ఈ ఏడాదిలో బంగారం దాదాపు రూ.20వేలకు పైగా పెరగడం గమనార్హం. ఈ క్రమంలో బంగారం సరికొత్త రికార్డును నమోదు చేసింది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర అక్షరాలా లక్ష రూపాయలకు చేరింది. దేశీయంగా లక్ష
రూపాయల మార్కును అందుకుంది. సాయంత్రం 5.30 గంటల సమయానికి 24 క్యారెట్ల పసిడి రూ.1,00,016కు చేరింది. ఆపై కాస్త దిగి వచ్చి రూ.99,900 వద్ద ట్రేడవుతోంది. శుక్రవారం ముగింపుతో పోలిస్తే దాదాపు రూ.2 వేలు పెరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు బంగారం ధర దాదాపు రూ.20 వేలకు పైనే పెరగడం గమనార్హం. డిసెంబర్ 31న సుమారు రూ.79 వేలు ఉన్న పసిడి ధర.. గడిచిన మూడున్నర నెలల్లో 26 శాతం మేర పెరిగింది. అటు వెండి ధర సైతం కిలో మళ్లీ రూ.లక్షకు చేరువవుతోంది. గతంలో ఓసారి లక్ష మార్కును దాటిన వెండి.. ప్రస్తుతం రూ.99,299 పలుకుతోంది. అటు- మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ 10 గ్రాముల పసిడి తొలిసారి రూ.96 వేల మార్కు దాటింది. జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్సులో 10 గ్రాముల పసిడి ఒక్క రోజులోనే రూ.1621 మేర పెరిగి ఇంట్రాడేలో రూ.96,875 వద్ద గరిష్ఠాన్ని తాకింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన అమెరికా- చైనాల మధ్య వాణిజ్యం విషయంలో సయోధ్య కుదిరేంతవరకు ఇదే పరిస్థితి కొనసాగొచ్చని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# అమెరికా వేదికగా ఇసిపై రాహుల్ ఆరోపణలు

న్యూఢిల్లీ: భారత ఎన్నికల కమిషన్ పూర్తిగా రాజీ పడిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అమెరికాలో ఓ కార్యక్రమంలో ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో హాజరైన వోటర్ల
గణాంకాలను రాహుల్ ఉటంకిస్తూ ఎన్నికల కమిషన్పై విరుచుకుపడ్డారు. యుఎస్ చేరుకున్న రాహుల్ గాంధీ ఆదివారం బోస్టన్లో ఒక కార్యక్రమంలో ఆ వ్యాఖ్యలు చేశారు. మామూలుగా చెప్పాలంటే మహారాష్ట్రలో ఉన్న వయోజనుల సంఖ్య కన్నా అధికంగా అసెంబ్లీ ఎన్నికల్లో వోట్లు- పడ్డాయని లోక్సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ ఆరోపించారు. 'ఎన్నికల కమిషన్ మాకు సాయంత్రం 5.30 గంటలకు వోటింగ్ గణాంకాలు ఇచ్చింది. సాయంత్రం 5.30 గంటలు, రాత్రి 7.30 గంటల మధ్య 65 లక్షల మంది వోటర్లు వోటు- వేశారు. అలా జరగడం భౌతికంగా అసాధ్యం. ఒక వోటర్ వోటు- వేయడానికి సుమారు మూడు నిమిషాలు పడుతుంది. మీరు లెక్క వేస్తే తెల్లవారు జామున 2 గంటల వరకు వోటర్ల లైన్లు ఉన్నాయని అర్థం. కానీ అది జరగలేదు' అని ఆయన చెప్పారు. 'మేము వీడియోగ్రఫీ కోసం అడిగినప్పుడు వారు నిరాకరించడమే కాకుండా మేము వీడియోగ్రఫీ కోసం అడిగే వీలు లేకుండా చట్టాన్ని కూడా మార్చారు' అని రాహుల్ ఆరోపించారు. 'ఇసి రాజీ పడిందనేది సుస్పష్టం. వ్యవస్థతోనే ఏదో లోపం ఉందనేది కూడా సుస్పష్టం. నేను ఇది ఎన్నో సార్లు చెప్పాను' అని రాహుల్ తెలిపారు. నిరుడు నవంబర్లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి శివసేన ఎన్సిపి కూటమి మహాయుతి కాంగ్రెస్, ఎన్సిపి(ఎస్పి), శివసేన (యుబిటి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) కూటమిని చిత్తు చేసింది. రాహుల్ ఆరోపణలకు బిజెపి తీవ్రంగా స్పందించింది. రాహుల్ను ఒక 'దేశద్రోహి'గా బిజెపి అభివర్ణించింది. తాను గతంలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తానని చెప్పిన రాహుల్ 'అసలు వ్యవస్థలోనే ఏదో లోపం ఉంది' అని ఆరోపించారు. అయితే, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యతో ఆయన విమర్శను బిజెపి ముడిపెట్టింది. రాహుల్ విదేశీ గడ్డపై దేశీయ వ్యవస్థలను 'అవమానించడమే' కాకుండా, అవినీతికి కూడా పాల్పడ్డారని పార్టీ ఆరోపించింది. రాహుల్, ఆయన తల్లి 'నిధుల స్వాహా'కు 'జైలుకు వెళతారు' అని బిజెపి సూచించింది. ఇసిపై రాహుల్ వ్యాఖ్యలను బిజెపి ఎంపి, జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఆక్షేపిస్తూ, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యపై ఆగ్రహాన్ని ఆయన ఇసిపై వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. 'అలా చేయడం వల్ల ఏమీ జరగదు. ఇడి మిమ్మల్ని వదలిపెట్టదు. సంస్థలు వాస్తవాల ఆధారంగా పని చేస్తుంటాయి, నేషనల్ హెరాల్డ్ వ్యవహారం అందరికీ తెలిసినదే. నేరం దృష్ట్యా మీరు, మీ తల్లి అరెస్టయి జైలుకు వెళతారు' అని సంబిత్ పాత్రా ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో చెప్పారు. రాహుల్ గాంధీ, ఆయన తల్లి సోనియా గాంధీ ఇద్దరూ ఈ కేసు సందర్భంగా జైలుకు వెళతారు' అని ఆయన స్పష్టం చేశారు. 'విదేశీ భూభాగంపై భారతీయ సంస్థలను, భారతీయ ప్రజాస్వామ్యాన్ని మీరు అవమానిస్తున్నందుకే కాకుండా నేషనల్ హెరాల్డ్ కేసులో కోట్లాది రూపాయల దేశం సొమ్మును మీరు, మీ తల్లి స్వాహా చేసినందుకు కూడా మీరు దేశద్రోహి. మీరు, మీ తల్లి దీనితో తప్పించుకుపోలేరు' అని పాత్రా అన్నారు. రూ. 988 కోట్ల మేరకు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతరులపై ఇడి న్యూఢిల్లీలోని ఒక ప్రత్యేక కోర్టులో ఇటీ-వల ఒక చార్జిషీట్ దాఖలు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ)లోని వివిధ సెక్షన్ల కింద కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను నంబర్ 1, 2 నిందితులగా పేర్కొంటూ ప్రాసిక్యూషన్ ఈ నెల 9న ఫిర్యాదు దాఖలు చేసింది. రాహుల్ గాంధీ శనివారం రాత్రి బోస్టన్ చేరుకుని వాణిజ్యవేత్తలు, భారతీయ సమాజం సభ్యులతో సమాలోచనలు ప్రారంభించారు. ఆయన రోడ్ ఐలాండ్లోని బ్రౌన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారు.

# బెజ్జోర గుడిలోని అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన బెజ్జమహాదేవి

భీంగల్,ఏప్రిల్ 21,మన సాక్షి:



భీంగల్ మండలంలోని బెజ్జోర గ్రామంలో గల అతి ప్రాచీన శైవ దేవాలయం, అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన బెజ్జమహాదేవి ఆలయాన్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు, రామన్నపేట చరిత్ర గ్రంథ రచయిత కంకణాల రాజేశ్వర్ సోమవారం సందర్శించారు. నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లోని బెజ్జోర గ్రామం "బెజ్జందేవి" గుడిలోని శిల్పం పాల్కురికి సోమన రాసిన 'బసవపురాణం' లోని బెజ్జమహాదేవి శిల్పమేనని ప్రముఖ చరిత్ర పరిశోధకుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ ద్వారా రూఢీ పరిచారు. ఒడిలో శిశువుతో అగుపించే ఈ విగ్రహం శివుణ్ణి పాపడినిచేసి లాలిస్తున్న బెజ్జమహాదేవినే దేవతగా గుడిలో ప్రతిష్టించారు.

ఈ సందర్భంగా ప్రముఖ చరిత్రకారుడు కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ... అరుదైన చారిత్రక విగ్రహాలేన్నో ఈ దేవాలయంలో చూడవచ్చని అన్నారు. వీరశైవ భక్తుల శిల్పాలలో అక్కమహాదేవి విగ్రహం ప్రసిద్ధమైందిగా పేర్కొన్నారు. చాళుక్యశైలి గుడిలో కనిపించే మరొక దేవతాశిల్పం చాముండేశ్వరిది. ఇంకొకటి శైవ భక్తునిది. ఈ దేవాలయంలో రెండు శైలుల గణపతులు, ఒక షణ్ముఖుడు, రెండు శైలుల శివలింగాలు, ఒక లింగం వెనక కనిపిస్తున్న లగుడధారి పాశుపతుడు, కాలాముఖ శైవగురువు మున్నగు విగ్రహాల్ని పరిశీలించడం జరిగిందని అన్నారు. గుడికి అనుబంధంగా మెట్లబావి కూడా ఉండేదని అది కాలక్రమేణ కనుమరుగై పోయిందని అన్నారు. సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ హైదరాబాదు నుండి ఫోన్ లో మాట్లాడారు. బెజ్జోర లోని బెజ్జమహాదేవి ఆలయాల్లోని శిల్పాలు, విగ్రహాల ఛాయాచిత్రాలను చారిత్రిక దృష్టితో పరిశీలించి, పరిశోధించి అనేక చారిత్రిక విషయాల్ని వెలుగులోకి తెచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామోజు హరగోపాల్ కంకణాల రాజేశ్వర్ తో ఫోన్ లో మాట్లాడుతూ 10వ శతాబ్దానికి చెందిన గణపతి, మరొక గణపతి 12వ శతాబ్దానికి చెందినది. 10, 11వ శతాబ్దాలకు చెందిన చాళుక్య శైలిలో గల గుండ్రని పానవట్టం,ఘంసానా విమానంతో కూడిన ఆలయాల నిర్మాణశైలి,16వ శతాబ్దికి చెందిన శికాంజనేయుడు, శైవ సంప్రదాయానికి చెందిన రెండు జతల పాదాలు,16వ శతాబ్దానికి చెందిన వీరగల్లు విగ్రహం, అక్షరాలు చెరిగిపోయిన శాసన స్తంభం, శైవ సాధువుల ప్రతిష్ట లింగాలు,15వ శతాబ్దికి చెందిన షణ్ముఖుని విగ్రహం పూజలందుకోవడం విశేషంగా పేర్కొనవచ్చని కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హర గోపాల్ విగ్రహాలన్నింటిని చూసి పలు ఆసక్తికర విషయాల్ని విషదీకరించారు. బెజ్జం దేవి ఆలయంలో 13వ శతాబ్దానికి చెందిన బెజ్జమహాదేవి విగ్రహం ఇక్కడ నెలకొని ఉండడం చాలా అరుదైన శిల్పాన్ని గుర్తించామని అన్నారు. ఇట్లాంటి విగ్రహాలు దేశంలో, రాష్ట్రంలో చాలా అరుదుగా కనిపిస్తాయని వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

## భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే 3న మెగా జాబ్ మేళా



నారాయణపేట టౌన్, ఏప్రిల్ 21, మన సాక్షి :

నారాయణపేట జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే 3న జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ రోడ్డులో ఉన్న ఎస్.ఆర్. గార్డెన్స్ లో ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇట్టి మెగా జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రికను సోమవారం పట్టణంలో భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చదువులు పూర్తి చేసి ఉద్యోగాలు, ఉపాధి లేక అనేక మంది యువతీ యువకులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని తెలుసుకుని వారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 25 ప్రముఖ ఎం.ఎన్.సీ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ( బి ఎ, బి ఎస్ సి, బి కం) డిప్లమా, బిటెక్, ఐటిఐ విద్యార్హతలు కలిగిన యువతీ యువకులు మీ యొక్క బయోడేటా తో పాటు విద్యార్హత కలిగిన జిరాక్స్ సర్టిఫికెట్లు, ఒక ఫోటో తీసుకువచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులు ఇట్టి మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ గౌడ్,రుద్రారెడ్డి,హనుమంతు, వై.సంతోష్, శివరాజ్, ఎం.సంతోష్, నరేష్ గౌడ్, ప్రవీణ్, విజయ్, రాజు తదితరులు ఉన్నారు.

## ప్లీనరీకి తరలివెళ్లిన ఉద్యమకారులు




దంతాలపల్లి,ఏప్రిల్ 21,మన సాక్షి:

తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల దంతాలపల్లి మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న అన్నారు. సోమవారం మండల ఉద్యమకారులు ప్లీనరీకి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.25000 పెన్షన్, కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షుడు మార్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల రాములు గౌడ్,చిర్ర లింగయ్య, చిల్ల లక్ష్మణ్,కాగితోజు వెంకటేశ్వర్లు,ఎలగం శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి
### డీఎస్పీ నల్లపు లింగయ్య

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 21, మన సాక్షి :



ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సోమవారం డి.ఎస్.పి. కార్యాలయంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య బాధితుల నుండి 05 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఎలాంటి ఆవేశాలకు లోనుకారాదు అని ఫిర్యాదుదారులకు డి.ఎస్.పి. సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని, ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఫిర్యాదు దారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని డి.ఎస్.పి. తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని డి.ఎస్.పి. కోరారు.

## ఉపాధ్యాయుని సన్మానించిన గ్రామస్తులు

మందమర్రి రూరల్,ఏప్రిల్ 21,మన సాక్షి:



42 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించి ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి మంచి పేరు ప్రఖ్యాతులు గడించిన టీచర్ నరేంద్ర రావు మండలంలోని పొన్నారం జిల్లా పరిషత్ పాఠశాలలో గత ఏడు సంవత్సరముల నుండి విద్యార్థులకు విద్యనందిస్తు సోమవారం రోజు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా పొన్నారం గ్రామ నాయకులు సంఖ్య శ్రీనివాస్ వాలా రవీందర్రావు పెంచాల మధు దుర్గంమధు. వేల్పుల రాజారాం ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్యలు వారిని ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు.

## గ్రీవెన్స్ డేతో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల, ఏప్రిల్ 21,మన సాక్షి:



జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి
### జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల, ఏప్రిల్ 21,మన సాక్షి:



కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలనిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం మెట్ పల్లి మండలంలోని మెట్ల చిట్టాపూర్ మహిళా సమాఖ్య ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ముత్యంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్యాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని , నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని ఎలక్ట్రికల్ తూకం ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేయాలని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు క్రీడా దుస్తులు అందజేత



భీంగల్,ఏప్రిల్ 21,మన సాక్షి:

బడా భీంగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదుకున్నటువంటి 2012/13 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బడా భీంగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 20 జతల క్రీడా దుస్తులు బహుకరించడం జరిగింది. పూర్వ విద్యార్థులు మాట్లాడుతు మేము చదుకున్న ఈ పాఠశాలలో ఏ సమస్య ఉన్న చేయడానికి ముందుంటాము అని అలాగే పాఠశాలకు మా వంతుగా ఇలా చేయడం ఆనందంగా ఉంది అని తెలియజేసారు..వీరిని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ స్వామి ,పిడి భూపతి మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

మేళ్లచెరువు,ఏప్రిల్ 21,మనసాక్షి:




మేళ్లచెరువులోని మహాసిమెంట్ పరిశ్రమలో అగ్నిమాపక వారోత్సవాలు సోమవారంతో ముగిసాయి. యూనిట్ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక అధికారుల సౌజన్యంతో మహాసిమెంట్ నందు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు,మాక్ డ్రిల్స్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరిశ్రమలోని కాలనీలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని, పరిశ్రమలో, నివాస గృహాల యందు అగ్ని ప్రమాదాలపై జాగ్రత్త వహించాలని,చిన్న పిల్లలు ఉంటే మరింత జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు. మహిళలు గ్యాస్ వియోగంలో చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. జీరో ఫైర్ యాక్సిడెంట్ తో పని చెయ్యాలని పిలుపునిచ్చారు. అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ మరియు వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పర్సనల్ జిఎం శ్రీరామ్, ఫైర్ ఆఫీసర్ లక్ష్మయ్య, సేఫ్టీ అధికారులు, కాలనీ మహిళలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ



ఆమనగల్లు,ఏప్రిల్ 21,మన సాక్షి:

ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సోమవారం తెలుగు దేశం పార్టీ కల్వకుర్తి నియోజక వర్గం మాజీ ఇంచార్జ్ నాగర్ కర్నూల్ అడ్ హా కమిటీ సభ్యులు ప్రముఖ సీనియర్ న్యాయవాది అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వం కార్డులను పంపిణీ చేశారు. టిడిపి సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యాలయం నుండి జాతీయ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ తెలుగు దేశం సభ్యత్వం కార్డుల ప్రాముఖ్యత ప్రమాదంలో చనిపోయిన వారు ఎవరైనా ఉంటే వారికి ఐదు లక్షలు బీమా వర్తించే విధంగా నారా చంద్రబాబు నాయుడు లోకేష్ చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. టిడిపి సభ్యత్వం తీసుకొని పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన ఘనత తెలుగు దేశం పార్టీకే దక్కుతుందని తెలిపారు. ప్రజల కష్టాలను చూసి తెలుగు దేశం పార్టీని స్థాపించిన మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు దేశంలోనే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. పెన్షన్ పథకాన్ని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా ఏర్పాటు చేసి బడుగు బలహీన హరిజన గిరిజన వర్గాలకు చేయూతను అందించారని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో టిడిపి జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందు తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ అడ్ హా కమిటీ సభ్యులు వజ్ర లింగం తిమ్మయ్య, మాజీ ఎంపీటీసీ సత్తయ్య,కాలె శివ,జగన్,మహేష్, నిజ లింగప్ప,లు పాల్గొన్నారు.

## హార్ట్ సర్జరీ కోసం ఎల్ఓసి అందజేత



భీంగల్,ఏప్రిల్ 21,మన సాక్షి:

భీంగల్ మండల కేంద్రానికి చెందిన నస్రీన్ బేగం అహ్మద్ హార్ట్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హార్ట్ బైపాస్ సర్జరీ అవసరమై నిమ్స్ హాస్పిటల్ లో చేరడంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వారికి చికిత్స కొరకు 2,25,000 రూపాయల ఎల్వోసి ఎమ్మెల్యే మంజూరు చేయించారు. హైదరాబాద్ లోని నివాసంలో బాధితునికి ఎల్వోసి కాపీ మ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎల్వోసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గారికి ఎప్పుడు రుణపడి ఉంటాము అని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు..

## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

పెన్ పహాడ్,ఏప్రిల్ 21,మన సాక్షి :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశముల మేరకు ఉదయం 11:00 గంటలకు పెన్ పహాడ్ మండల కేంద్రంలో గల సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ ప్రభుత్వం వారు నూతనగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు జరుగుతుందని తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ తెలిపారు. భూభారతి అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉన్నంత అధికారులు హాజరుగును కావున మండల పరిధిలో ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు,మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతు సోదరులు సోదరీమణులు పాల్గొనాలని 29 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతు సోదరులు భూ భారతి సదస్సుకు హాజరుకావాలని ఆయన రైతులను కోరారు.

# అంబేడ్కర్‌ను అవమానించింది కాంగ్రెస్



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 21 మనసాక్షి :-**

రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేడ్కర్ ను కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి అడుగడుగునా అవమానించిందని కానీ, బిజెపి అంబేడ్కర్ ను అభిమానించి ఆరాది స్తున్నదని ఎస్సీమోర్చా ఇంఛార్జి మాజీ ఎంపి మునిస్వామి, బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు. అంబేడ్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా సోమవారం శాసనపల్లి రోడ్డు లో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అధ్యక్షతన జరిగిన సదస్సులో వారు ముఖ్య అతితులుగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగాన్నీ అంబేడ్కర్ ఆశయాలను నేర వెరుస్తున్నది కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. నెహ్రూ కు అంబేడ్కర్ ను రాజ్యాంగ కమిటీలో నియమించడానికి సైతం ఇష్టం లేదనీ గుర్తు చేశారు. అంతేకాకుండా రెండుసార్లు అంబేడ్కర్ పై పనిమనిషిని పోటీ చేయించి ఓడ గొట్టారని అన్నారు. 60 ఏళ్ల పాలనలో అంబేడ్కర్ కు భారత రత్న ఇవ్వకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. 108 సార్లు రాజ్యాంగాకి సవరణలు తీసుకువచ్చి ఎమర్జెన్సీ, రాష్ట్ర పతి పాలనకు ఉపయోగించుకుంది అని విమర్శించారు. కానీ బిజెపి ప్రజల శ్రేయస్సు కోసం కొన్న సవరణలు మాత్రమే చేసిందనీఅన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షి స్తున్నది బిజెపి మాత్రమే అన్నారు. చంకలో రాహుల్ గాందీ రాజ్యాంగాన్ని పెట్టు కుని రాజ్యాంగానికి తూట్లుపొడుస్తున్నారనీ మండిపడ్డారు. ఎస్సిలు ప్రజలకు మరింత చేరువై రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపిని అధికారం లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి. కొండయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పి బాషా, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్. విజయ్ కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి. కృష్ణ,, నర్సన్ గౌడ్ , జిల్లా బిజెపి కార్యదర్శి సుజాత, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ ,మండల అధ్యక్షురాలు జ్యోతి సాయిబన్న, జిల్లా పార్టీ నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పలువురికి జైలు శిక్ష..జరిమానా



**సూర్యాపేట,ఏప్రిల్ 21,మన సాక్షి:**

గత కొన్ని రోజులుగా ఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని వివిధ ప్రాంతాలలో వాహనాల తనిఖీలు నిర్వహించగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని సోమవారం కోర్టు నందు హాజరు పరచగా నలుగురికి జైలు శిక్ష రూ. 2000 జరిమానా, తొమ్మిది మందికి రూ. 9000 జరిమానా విధిస్తూ సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి. రమణ తీర్పు చెప్పినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రాల్లో పలు చౌరస్తాల్లో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. 13 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు. అనంతరం కోర్టులో హాజరు హాజరుపరచగా నలుగురిలో ముగ్గురికి రెండు రోజులు జైలు శిక్ష, ఒక్కరికి ఒక్కరోజు జైలు శిక్ష రూ. 8,000 జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి ఎవరైనా వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు.

## నేడు తడ్కల్ లో భూ భారతి అవగాహన సదస్సు



**కంగ్టి, ఏప్రిల్ 21, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ సి. భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం తడ్కల్ గ్రామంలోని దేవి ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి 2025 చట్టంపై నిర్వహించనున్న అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎంపి సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఆర్డిఓ అశోక్ చక్రవర్తి, హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## మనిమద్దెలో బడి బాట

**శాలిగౌరారం,ఏప్రిల్ 21,మన సాక్షి:**



బడికి వెళ్లకుండా ఇంటి వద్ద ఉండే పిల్లలంతా బడిలో చేరాలని ఉపాధ్యాయులు కోరారు. శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం లో భాగంగా ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎం విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాలు, మధ్యాహ్నం భోజనము, రెండు జతల ఏకరూప దుస్తులు, వారానికి మూడు రోజులు రాగి జావా, మూడు రోజులు కోడిగుడ్డు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, మల్లేష్, మారోజు వెంకటాచారి అంగన్వాడీ టీచర్ శంకరమ్మ, ఏ ఎన్ ఎం సువర్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో మొక్కజొన్న పంట దగ్ధం

### రూ.50వేల వరకు నష్టం

### బోరున విలపిస్తున్న రైతు కుటుంబం

**కంగ్టి, ఏప్రిల్ 21, మన సాక్షి :**



షార్ట్ సర్క్యూట్ తో ఒక ఎకరం మక్కా పంట కాలి బూడిద అయింది. ఈ సంఘటన కంగ్టి మండల ఘనపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కంగ్టి మండల తడ్కల్ గ్రామానికి చెందిన భగవాన్ సయ్యద్ అనే రైతు తనకున్న ఎకరం భూమిలో మక్కా సాగు చేస్తున్నాడు. పంట చేతికి వచ్చే సమయానికి మక్క పంట షార్ట్ సర్క్యూట్ తో పంట మొత్తం కాలి బూడిద అయిందని. ఆవేదన వ్యక్తం చేశాడు. సుమారు రూ. 50 వేల వరకు తనకు పంట నష్టం వాటిలినట్లు తెలిపాడు. తమ యొక్క కుటుంబం వ్యవసాయంపైనే ఆధారపడి ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని ఉన్నతాధికారులు వేడుకుంటూ రైతు కుటుంబం బోరున విలిసింది.

## తడ్కల్ లో పోషణ పక్షం పై అవగాహన

**కంగ్టి, ఏప్రిల్ 21, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో సోమవారం ఆరోగ్య ఉప కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్నిహా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుజాత రాథోడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ ఖేడ్ సిడిపిఓ సుజాత హాజరయ్యారు. తడ్కల్ సెక్టర్ పరిధి అంగన్వాడీ టీచర్లు పోషణ పక్షంపై అవగాహన ప్రణాళికలను వివరించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషక పదార్థాల స్టాళ్లను ఏర్పాటు చేశారు. మహిళలను ఆరోగ్యవంతులుగా చేస్తామని టీచర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తడ్కల్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**శాలిగౌరారం,ఏప్రిల్ 21,మన సాక్షి:**



కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో పలువురికి సీఎం ఆర్ చెక్కులను పంపిణీ చేశారు. కట్టగురి పార్వతమ్మ కు 35 వేలు, భూపతి సత్యనారాయణ కు 45 వేలు, బెల్లి సరస్వతి భర్త సైదులు కు 60 రూపాయల చెక్ లను ఇంతియాజ్ అహ్మద్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదగోని కవిత రాంలింగయ్య, మాజీ ఉపసర్పంచ్ సైదులు, మాజీ వార్డ్ సభ్యులు పద్మ రమేష్ పాల్గొన్నారు.

## స్లాట్ బుకింగ్ విధానం రద్దు చేయాలి



**సూర్యాపేట,ఏప్రిల్ 21,మన సాక్షి:**

ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానాన్ని తొలగించి పాత పద్ధతి ద్వారానే రిజిస్ట్రేషన్లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూర్యాపేట దస్తావేజు విలేకరుల సంఘం అధ్యక్షులు తన్వీర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో స్లాట్ బుక్ విధానాన్ని రద్దు చేసిందని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ విధానాన్ని అమలు చేయడం వలన కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. స్లాట్ విధానంతో రానున్న రోజుల్లో డాక్యుమెంట్ రైటర్స్ జీవన ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీంతో వినియోగదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మా బాధలు పట్టించుకోవాలని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానానికి వ్యతిరేకంగా దస్తావేజులేఖర్లు పెన్ డౌన్ బంద్ పాటించడం జరుగుతుందన్నారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ గుడుగుంట్ల అంబేద్కర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఆకునూరి మురళీ మనోహర్ రావు, కందిమల్ల మధుసూదన్, గౌరవ సలహాదారులు ఎండి గౌస్ ఖాన్, రవీందర్ రావు, గట్టు మహేందర్, వీర్లపాటి వెంకన్న, మారోజు విక్రమ్ కుమార్, చెరుకు శ్రీనివాస్, కొల్లూరు సోమయ్య, వినయ్ కుమార్, నజీర్, పసుపులేటి సతీష్, రజినీకాంత్, సాయి, విక్రమ్, నజీర్ బాషా, ఉపేంద్రాచారి, జానయ్య, ప్రతాప్, ఉపేందర్, వెంకన్న, చైతన్య, సందీప్, నరేష్, హరీష్, మహేష్, ఉమారాణి, మదీన, వర్రే శివ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్షలు

**రామసముద్రం,ఏప్రిల్ 21, మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం ఆరవ తరగతి ప్రవేశపరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలు ఉదయం 10గంటల నుండి 12గంటలవరకు జరిగాయి. మొత్తం విద్యా ర్థులు 189 మందికి గాను 184 మంది హాజరయ్యారు. ఐదుగురు గైర్హాజర్ అయ్యారని ఎం ఈ ఓ 2ఆంజనేయులు తెలిపారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. ఎస్సై జి. రవికుమార్ పరీక్ష కేంద్రం వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ పరీక్ష కేంద్రంలో ఎం ఈ ఓ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, పోలీస్ సిబ్బంది బాలాజీ, టీచర్ నాగరాజ, మెడికల్ సిబ్బంది, ఆదర్శ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్థగతంగా బిజెపిని బలోపేతం చేద్దాం



**సూర్యాపేట,ఏప్రిల్ 21,మన సాక్షి:**

సంస్థగతగా బిజెపి పార్టీని బలోపేతం చేద్దామని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారని తెలిపారు. ఒక సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు.. వక్ఫ్ బోర్డు చట్ట సవరణ పై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఖండించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర పార్టీ ఇచ్చే పిలుపులను కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచుకొని అత్యధిక స్థానాలలో విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి రాజమౌళి, రాష్ట్ర నాయకులు బొబ్బ భాగ్యరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు సలిగంటి వీరేంద్ర, మల్లెపాక సాయిబాబా, అసెంబ్లీ కన్వీనర్లు కాపా రవికుమార్, కనగాల నారాయణ, రాష్ట్ర నాయకులు నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, వంగవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సద్ది అన్నంతో ఆరోగ్యం



**సూర్యాపేట,ఏప్రిల్ 21,మన సాక్షి:**

మనం ఆరోగ్యంగా ఉంటేనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు అని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ముప్పారపు నరేందర్ అన్నారు. సోమవారం ఉదయం కొత్త బస్టాండ్ సమీపంలో మన ఊరి చెద్దన్నం అనే ఫుడ్ స్టాల్ ను శివ సాయి పిరమిడ్ ట్రస్ట్ అధ్యక్షులు తోట నాగమణి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొర్రలు సామలు అరికలు లాంటి చిరుధాన్యాలతో చేసిన అల్పాహారం తీసుకుంటే రోజంతా ఎంత ఉత్సాహంగా ఒత్తిడి లేకుండా పనిచేసుకోవచ్చని మనం ఆరోగ్యంగా ఉంటూ మన పర్యావరణాన్ని కూడా కాపాడాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. నిర్వాహకులు డాక్టర్. పసల భాస్కర్, క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ పర్యావరణం మరియు ఆరోగ్యం కోసం ఇంటి నుండి బాక్సులతో పార్సిల్ కోసం వచ్చే వారికి ప్రత్యేక తగ్గింపు కలదు అని తెలిపారు. గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్. తోట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ విజయవంతం చేయాలని పూజలు



**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 21,మన సాక్షి:**

ఈనెల 27న వరంగల్ జిల్లాలో నిర్వహించే బిఆర్ఎస్ రజితోత్సవ సభ విజయవంతం కావాలని పిల్లల మర్రి శివాలయంలో బిఆర్ఎస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్నాక సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్ మాట్లాడారు. సమైక్యపాలనలో వివక్ష గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్ర సాధనతో తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర సాధనలో ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శాంతియుత వాతావరణంలో పోరాటాలు కొనసాగించారని వివరించారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంన్నర కాలంలోనే రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ఎన్నికల జరిగినా గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కెసిఆర్ సభ చూసేందుకు గులాబీ శ్రేణులు ఉత్సాహంతో ఉన్నారని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బంగారి శ్రీనివాస్, రాపర్తి సైదులు, బత్తుల రమేష్, రాపర్తి మహేష్, పూర్ణయ్య, శంకరాచారి, జె. సత్యనారాయణ, రాజు, వెంకన్న, లింగయ్య, వీరయ్య, నాగరాజు, సత్తయ్య, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం జెండా దిమ్మెను పరిశీలించారు.

# చర్లపాలెం సొసైటీ సెంటర్లో వడదెబ్బ తాకి మహిళ రైతు మృతి

## ప్రేమలతది ప్రభుత్వ హత్య: ఎర్రబెల్లి

**తొర్రూర్,ఏప్రిల్ 21,మన సాక్షి :**



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడదెబ్బకు హఠాత్తు మరణం చెందిన హనుమాన్ల ప్రేమలత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు."గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఉండేవి,రైతులకు రక్షణ కల్పించేది. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది," అని ఎర్రబెల్లి విమర్శించారు. చర్లపాలెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో నీళ్లు నీడ పైద్యానికి సంబంధించి ఎటువంటి వసతులు కల్పించలేకపోవడంతో ఎండ దెబ్బకు ప్రేమలత మరణించిందని తెలిపారు. రైతు బంధు సకాలంలో ఇవ్వలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతు ఋణ మాఫీని సగం సగంగా చేసి రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ఇప్పుడు కొనుగోలు కేంద్రాల్లో నీరు, నీడ వంటి మౌలిక వసతులు లేకపోవడం వల్ల రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు."ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, రైతులను రక్షించే చర్యలు తీసుకోవాలి. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా రైతులు నిరసనల బాట పట్టే పరిస్థితి ఏర్పడుతుంది," అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,మాజీ జెడ్పీటీసీ మంగలపల్లి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ తూర్పటి అంజయ్య, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.ప్రదీప్రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, చర్లపాలెం మాజీ ఎంపీటీసీ కిరణ్,మాజీ కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులు ఎన్నమనేని శ్రీనివాస రావు, వంనిరాజు, తంగెళ్ళ టి రవి,శంకర్,జైసింగ్,ఎస్కే అంకూస్, కాలునాయక్, రాయేశెట్టి వెంకన్న, జాటోత్ స్వామి, భాస్కర్, సోమలింగం, డిష్ శ్రీనివాస్, ఎల్పుకొండ రమేష్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలన

**దోమకొండ, ఏప్రిల్ 21, మన సాక్షి:**



దోమకొండ 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ,నిర్మాణం కోసం స్థలాన్ని డిసిహెచ్ఎస్ జిల్లా వైద్య సమన్వయ అధికారిణి విజయ లక్ష్మి, తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఇన్ఫ్రాటెక్చర్ డెవలప్ మెంట్ ఈఈ కుమార్ అధికారులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..... రాష్ట్ర ప్రభుత్వం రోగులకు నాణ్యమైన వైద్యం అందించేందుకు, దోమకొండ మండల కేంద్రంలో నూతనంగా 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం 22 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని .ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ,వెనుక ఉన్న స్థలాన్ని పరిశీలించామని పూర్తి వివరాలు పై స్థాయి అధికారులకు నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, నాయకులు సీతారాం మధు, తాహసిల్దార్ సంజయ్ రావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు కృషి చేయాలి

**దోమకొండ, ఏప్రిల్ 21, మన సాక్షి:**



మహిళలను ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డైరెక్టర్ జాన్సన్ అన్నారు. దోమకొండ మండల కేంద్రంతో పాటు, లింగుపల్లి గ్రామాలలో మహిళా సంఘం ఆధ్వర్యంలో చేపడుచున్న జీవనోపాదుల కార్యక్రమాలు , ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ,జీవనోపాదుల డైరెక్టర్ జాన్సన్ మాట్లాడుతూ.... గ్రామ సంఘం మహిళలు శ్రీనిధి బ్యాంకు లింకేజీ తదితర రుణాలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ప్రతి గ్రామ సంఘం మహిళలకు , రుణాలు అందించే విధంగా చూడాలని, రుణాలు సకాలంలో చెల్లించే విధంగా అధికారులు చేయాలన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం మహిళలు నిర్వహిస్తున్న ఎంటర్ ప్రైజెస్, మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా శక్తి క్యాంటీన్ నీ సందర్శిన్షరు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్ ఏపీడి మురళి కృష్ణ , ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డిపిఎం సుధాకర్ , ఏపిఎం రాజు, మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**మిర్యాలగూడ,ఏప్రిల్ 21, మన సాక్షి:**

మండలంలోని గూడూరు గ్రామంలో యాదవ పెద్దల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి జాతరను ఘనంగా నిర్వహించారు.గంగమ్మ తల్లి జాతరలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జొన్నలగడ్డ రంగా రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, చిమట మల్లయ్య, కంపసాటి మధుసూదన్, రవి, గిరి తదితరులు ఉన్నారు.

# ఈదురుగాలులు..ఉరుములు మెరుపులతో భారీ వర్షం..!

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 21, మన సాక్షి :**





జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం ఈదురుగాలులు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. జిల్లా కేంద్రంలో అకాల ఈదురు గాలు మెరుపులతో కూడిన భారీ వర్షంతో సత్య సాయి కాలనీ, ఆర్డిఓ ఆఫీస్ ముందు భాగంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి రోడ్డుపైపడ్డాయి. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం.పర్నిక రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్ అధికారులు ఎస్ ఈ వెంకటరమణ, ఏడి శ్రీనివాస్, ఏఈ.శ్రీనివాస్ విరిగిన విద్యుత్ స్తంభాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించారు. రోడ్డుపై అడ్డంగా పడ్డ చెట్లను తొలగించారు. అలాగే హైదరాబాద్ రోడ్డులో విభాగిని మధ్యలో అమర్చిన 3 లైట్ల స్తంభాలు విరిగి రోడ్డుపై అడ్డంగా పడ్డాయి. వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో కుప్పలుగా పోసిన ధాన్యం నీటిలో కొట్టుకుపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 21,మన సాక్షి:**




శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి , చందానగర్,యూసుఫ్ గూడా , పటాన్‌చెరు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 27 వినతులు అధికారులకు అందాయి. ఇందులో జోనల్ కార్యాలయంలో 8, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 11, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 5 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు.

# ఉద్భవ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 21,మన సాక్షి:**

శేరిలింగంపల్లి గుల్ మొహర్ కాలనీలోని పార్కులో మియాపూర్ ఉద్భవ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో 21వ తేదీ సోమవారం ఉదయం 6 గంటల నుండి 10గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్, బరువు పరీక్షలను ఉచితంగా నిర్వహించి తగు సూచనలు సలహాలను అందించారు.ఈ సందర్భంగా గుల్ మొహర్ కాలనీ అసోసియేషన్ వారు మాట్లాడుతూ, ఉచిత వైద్య శిభిరం లోని ఆరోగ్య పరీక్షలను సద్వినియోగ పరచుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరూ వయసుతో నిమిత్తం లేకుండా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగ పరచుకుని ఆరోగ్యంగా వుండేందుకు ముందడుగు వేయాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరానికి స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఉచిత వైద్య శిబిరంలోని ఆరోగ్య పరిక్షలను సద్వినియోగ పరుచుకున్నారు.

# వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్యలు రావద్దు

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 21,మన సాక్షి:**



తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశనిర్దేశంలో అధికారులు అభివృద్ధి,సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హాఫీజ్□పేట్ డివిజన్ పరిధిలోని జలమండలి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి, కొండాపూర్, లింగంపల్లి,హాఫీజ్ పెట్ మాదాపూర్ డివిజన్ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం,డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబంధులు తలెత్తకుండా చూడాలని,బస్తీలలో కొంత భాగం డ్రైనేజీ ఔట్ లెట్ సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజలు,బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఆకట్టుకున్న భరతనాట్య నృత్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 21,మన సాక్షి:**



శ్రీ నారాయణి నాట్యాలాయ 13వ వార్షిక వేడుకలను పురస్కరించుకుని మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహించిన వేడుకల్లో కళాకారుల భరతనాట్య నృత్య ప్రదర్శనలు అధ్యంతం పట్టుకున్నాయి. నారాయణ నాట్యాలయ వ్యవస్థాపకులు, భరతనాట్య గురువు సంతోష కుమార్ తమాంగ్ శిష్య బృందం నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ప్రదర్శనల్లో పుష్పాంజలి, విఘ్నేశం అలరిపు, శబ్దం, పదవర్ణం, నటనం ఆదినార్ , నంది చౌల్. క్షేత్రయ్య పదం, తిల్లాన అంశాలను వీరింద, శాన్వి, సహస్ర, అంకిత, సోమా, ఉర్విజ, ఐశ్వర్య, ఇషితా, మోహన, రుచిత, హరిణి, భావనలు ప్రదర్శించి మెప్పించారు. అనంతరం కళాకారులందరికీ జ్ఞాపికలతో సత్కరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**దోమ,ఏప్రిల్ 21,మన సాక్షి:**

దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దోమ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంత కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, యాదయ్య గౌడ్, డైరెక్టర్లు మల్లేష్, వార్ల భాస్కర్, బ్యాగరీ శ్రీనివాస్, రమేష్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్త పేట ఆనంద్, వికారాబాద్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్, చంద్రకాంత్, కైసార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి

## ముఖ్యమంత్రి కార్యదర్శి కే.మాణిక రాజ్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 21, మన సాక్షి:**



ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యదర్శి కె. మాణిక రాజ్ సూచించారు.సోమవారం నారాయణపేట పర్యటన కు వచ్చిన ముఖ్యమంత్రి కార్యదర్శి కి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గా%శీ%గ్వర్, బేన్ షాలోమ్ పుష్ప గుచ్చాలిచ్చి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో ముఖ్యమంత్రి కార్యదర్శి భూ భారతి పోర్టల్ , తాగునీటి సమస్యపై కలెక్టర్, అదనపు కలెక్టర్ల తో సమీక్ష జరిపారు. భూ భారతి పోర్టల్ అమలు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మద్దూరు మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులు, సదస్సులో రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల గురించి జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పైలెట్ కింద మద్దూరు మండలంలో రైతులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన సమస్యల ను పోర్టల్ లో నమోదు చేసి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

# ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట

**దోమ,ఏప్రిల్ 21,మన సాక్షి:**



వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ ఎంపీపీస్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంపిణీ మరియు ర్యాలీ తీయడం జరిగింది. ఇందులో భాగంగా మండల విద్యాధికారి వెంకట్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి మన ప్రభుత్వ పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ నర్సరీ ఎల్ కె జి, యు కె జి, తరగతులు కూడా ప్రారంభమవుతున్నది. పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన ప్రాజెక్టర్ సహాయంతో డిజిటల్ బోధన కూడా చేయబడుతుంది. ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత ఏకరుప దుస్తులు వాతావరణం ఆనందకరమైన బోధనాభ్యసన మన ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే సాధ్యమని తెలియజేశారు. ఈ బడిబాట కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. పాండు, ఏ ఏ పీ సి సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ 'భూ భారతి'చట్టంతో న్యాయం: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టేక్మాల్,ఏప్రిల్ 21,మన సాక్షి:**



భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం "భూ భారతి" చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని రైతు వేదికల్లో నిర్వహించిన భూ భారతి - ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్డీఓ రమాదేవి తాసిల్దార్ తులసీరామ్ ఎంపీడీవో విటల్ సంబంధిత, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులు పారదర్శకంగా నిర్వహించి, భవిష్యత్ తరాలకు భూ హక్కుల విషయంలో స్పష్టత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూమి కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ధరణిలో పలు భూ సమస్యల పరిష్కారానికి అవకాశాలు లేవని, అలాంటి ఈ భూ భారతి చట్టం కింద ఎటువంటి భూ సమస్యలు అయినా సరే ఖచ్చితంగా పరిష్కారమవుతాయన్నారు. భూ కబ్జాలు, అక్రమాలు, వివాదాలను తొలగించి, రైతులకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం కీలకంగా పనిచేస్తుందన్నారు. సమస్యల పరిష్కారం దిశగా ఈ భూ భారతి చట్టంలో ఎలాంటి అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉందన్ని ప్రథమంగా ఈ చట్టంలోని సెక్షన్ - 4(4) ప్రకారం.. ఎవరైనా రైతుల భూమికి సంబంధించి రికార్డులో లేకున్నా, తప్పుగా ఉన్నా, రికార్డు వేరే పేరు మీద ఉన్నా కానీ సర్వే నంబర్ మారిపోయినా, అటువంటి సమస్య కలిగిన వారు తహసీల్దార్ కు దరఖాస్తు చేసుకొవలన్నారు. అలాగే ఈ చట్టం ద్వారా సేల్ డీడ్ కింద పూర్తి వివరాలను ప్రస్తావించవచ్చని, భూముల సర్వే మ్యాపు, సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని, రెండంచెల అప్పీల్ పద్ధతి భూ భారతిలో ఉందని, భూ భారతి ద్వారా 30 రోజుల్లో మ్యుటేషన్ చేయకపోతే 31వ రోజు స్వయంచాలికంగా (ఆటోమేటిక్) మ్యుటేషన్ జరుగుతుందని, నిషేధిత భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములన్నింటికి భూ భారతిలో పరిష్కారానికి అవకాశం ఉందని వెల్లడించారు. ఈ అవగాహన సదస్సులో మెదక్ జిల్లా ఆర్టిఏ సభ్యులు మల్లారెడ్డి జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సుబేదార్ మాన్ కిషన్ సాగర్ మజార్ అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**టేక్మాల్,ఏప్రిల్ 21,మన సాక్షి:**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేసిన కృషి ఫలితమే మారుమూల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి కారణమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు సోమవారం టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటైన తాత్కాలిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో తిరిగి వైద్య సేవలు , వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య పరంగా విద్యాపరంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సలహాలు సూచనలు మార్గదర్శికంగా పనిచేస్తున్నాయని తద్వారా వైద్య సేవలు విస్తృతం పరిచి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు ఆందోల్ నియోజకవర్గంలో టేక్మాల్ అల్లాదుర్గ్ రేగోడు చాలా వెనుకబడిన ప్రాంతాలుగా ఉంటాయని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్నారని ఇంతకుముందు వైద్య సేవలు పొందడానికి సదూర ప్రాంతాలకు వెళ్లి ప్రజలు ఇబ్బంది పడే వారిని ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందని 20వేల జనాభా ఉన్న ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసుకోవడం ప్రజలకు వైద్య సేవలు ఎంతో మెరుగుపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , డిప్యూటీ డిఎంహెచ్ ఓలు సృజన, అనిలా, హరి ప్రసాద్, వైద్యాధికారిని హర్షిత,సంబంధిత వైద్య సిబ్బంది మండల తాసిల్దార్ తులసి రామ్ మెదక్ జిల్లా ఆర్టిఏ సభ్యులు మల్లారెడ్డి టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాన్ కిషన్ అశోక్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి భూమ్ రెడ్డి అబ్రహం నరసింహారెడ్డి రామ్ చందర్ లక్మ నాయక్ జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు కుర్చీలు బహుకరణ




**ధర్మారం,ఏప్రిల్ 21,మన సాక్షి:**

ధర్మారం మండలంలోని నంది మేడారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 1994-1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఇటీవల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలకు 12 కుర్చీలను అందజేశారని హెచ్ఎం కే.వసంత తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాలకు కుర్చీలను అందజేయడం అభినందనీయమని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ బి. రాజకుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు ఆకారి రాజేశం, ఏంపల్లి శ్రీప్రవీణ్, తోకల వంశీ, పెంచికల లింగమూర్తి, ఆవునూరి తిరుపతి పాల్గొన్నారు.

# దంతాలపల్లి పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ అందజేత

**దంతాలపల్లి,ఏప్రిల్ 21, మన సాక్షి:**



దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యా వేత్త సేను రాజేష్,నెల్లూరి యాకన్న ఆధ్వర్యంలో సేను మహేశ్వరి, నెల్లూరి నారాయణ జ్ఞాపకార్థంగా "ఫ్రీజర్ బాక్స్"ను దంతాలపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందజేశారు.అనంతరం సేను రాజేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది అని చెప్పారు,అదే విధంగా త్వరలో సేను కీ"శే సేను మహేశ్వరి ట్రస్ట్ ని స్థాపించి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలకు,నెల్లూరి యాకన్న సహకారంతో స్పూర్తిదాయకమైన కార్యక్రమాలకు చేపడతామని అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై పిల్లల రాజు రాజేష్ సేవలు హెనలేనివి అని కొనియాడారు. అనంతరం దాతలకు గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించారు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు యాదవులకు సంక్షేమ పథకాలు అందించాలి



**మంగపేట,ఏప్రిల్ 21, మన సాక్షి:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులకు అన్ని రకాల సంక్షేమ పథకాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా అందించి పూర్తిగా ఆదుకోవాలని యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు కుంట రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు సోమవారం మండలంలోని కమలాపురంలో సీనియర్ సంఘ నాయకుడు నిమ్మల రాంబాబు యాదవ్ మాతృమూర్తి గంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుని కుటుంబాన్ని రవీందర్ యాదవ్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం సంఘ సమావేశం జరగగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ కులస్తులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరిగా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓట్లను వేయించుకున్న ప్రభుత్వాలు గద్దెను ఎక్కి యాదవులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని విడనాడి యాదవులకు సంక్షేమ పథకాలను అందించి పూర్తిగా అండదండలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో అన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి యాదవ్. జిల్లా నాయకులు అల్లంముల చంటి యాదవ్. అంతటి నాగరాజు యాదవ్. రవి యాదవ్. పులి గిల్లా శ్రీనివాస్ యాదవ్, దోమల నరసయ్య యాదవ్, చీకుర్తి సుధాకర్ యాదవ్, మండల నాయకులు కిష్టయ్య యాదవ్, గంగుల సంపత్ యాదవ్, గంగుల చంటి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**దోమ,ఏప్రిల్ 21,మన సాక్షి:**



వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దోర్నాలపల్లి గ్రామంలో మంగలి సరస్వతి, హరిజన బసప్ప,కు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, వెంకటరెడ్డి, నాగేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వి. ఓంకార్, తదితరులు గ్రామస్తులు ఉన్నారు...

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మంగపేట,ఏప్రిల్ 21, మన సాక్షి:**

మంగపేట మండలం జబ్బోనిగూడెం గ్రామానికి చెందిన కొప్పుల నారాయణ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 6వేల, రూపాయిల ఆర్థిక సహాయం అందజేసిన మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, నర్సింహ సాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, పార్టీ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, గాదె శ్రీనివాస్ చారి , కోరేం నర్సింహులు, ఆలే జనార్ధన్,నాలి సూర్యనారాయణ, ఎండీ అఫ్జల్ పాషా, యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్, తదితరులు పాలుగోన్నారు.

# జిపిఓలుగా నియమించాలని కలెక్టర్ కు వినతి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 21, మన సాక్షి:**



ప్రస్తుత మున్సిపల్ శాఖలో సర్దుబాటు అయిన వార్డు ఆఫీసర్లను గ్రామ పరిపాలన అధికారిగా అవకాశం ఇవ్వాలని నారాయణపేట జిల్లా వీఆర్ఏల సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. 2023లో జీవో నెంబర్ 81 మరియు 85 ద్వారా ప్రమోషన్ల పేరుట ఇతర విభాగాల్లో సర్దుబాటు కాబడిన తాము ప్రస్తుత వార్డు ఆఫీసర్లుగా మున్సిపల్ విభాగంలో 1266 మంది సర్దుబాటు అయ్యామని , ప్రస్తుతం ప్రభుత్వం రైతు హక్కులను కాపాడాలని ఏర్పాటు చేసిన రెవెన్యూ వ్యవస్థ మరింత బలోపేతం చేసేందుకు తాము జిపివోలుగా ఆప్షన్ పెట్టుకున్నామని తెలిపారు. వార్డు ఆఫీసర్లుగా దూరప్రాంతాలలో పనిచేస్తున్న తమకు జిపిఓ ఇప్పిస్తే తమ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, పిల్లలకు ఎంతో మేలు చేసిన వారవుతారని కలెక్టర్ ను వారు అభ్యర్థించారు. అంతేగాక మహిళా ఉద్యోగులు ఇంకా ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని తమను జిపిఓగా నియమిస్తే తమ శక్తి వంచన లేకుండా రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు కలెక్టర్ కు తెలిపారు.

# శ్రీ చంద్రశేఖరస్వామి ఆలయంలో మహాశివుడుకి పూజలు



**రామసముద్రం,ఏప్రిల్ 21, మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మండల కేంద్రంలోని దిగువ పేటలో వెలిసిన అతి పురాతన శ్రీ చంద్రశేఖర్ ఆలయంలో సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు బాలాస్వామి ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి చేసి చంద్రశేఖరస్వామి, పార్వతి దేవికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామిని దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామిని దర్శించు కున్న భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# జేఈఈ మెయిన్స్ లో గిరిజన విద్యార్థి 509వ ర్యాంక్

**చింతపల్లి,ఫిబ్రవరి 21,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతపురి తండాకు చెందిన ఓ నిరుపేద గిరిజన కుటుంబ విద్యార్థి అయిన కేతావత్ గ్యాంమ్లా కుమారుడు కేతావత్ మురళీకృష్ణ ఆల్ ఇండియా జేఈఈ 20 25 మెయిన్స్ లో 509వ ర్యాంకు సాధించాడు. ఈ విద్యార్థి 1 నుండి 10 వరకు మాల్ లోని సెయింట్ స్టీఫెన్ పాఠశాలలో అనంతరం హైదరాబాదులోని ఇంటర్ నారాయణ కళాశాలలో చదువుకొని జేఈఈ మెయిన్స్ లో సీట్ సాధించాడు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన ఆ విద్యార్థిని పలువురు తండా గిరిజనలు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కేతాతు లక్ష్మణ్ మరింత పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని ఆ తండా గిరిజనులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కష్టపడి చదివి చదివి ర్యాంకు సాధించిన విద్యార్థికి ఆ గ్రామ పంచాయతీ పెద్దలు శు భాకాంక్షలు తెలిపి విద్యార్థిని అభినందించారు. అనుభవించిన వారిలో కేతావత్ కిషన్ నాయక్, గోపాల్ నాయక్, మల్లేష్ నాయక్, శ్రీను నాయక్, నరసింహ నాయక్, తదితరులు ఉన్నారు.

# గోపులారం గ్రామంలో పగిలిపోయిన మ్యాన్ హెూల్స్

## - వెలగని వీధి దీపాలు..చీకట్లో పాములు

**శంకర్‌పల్లి,ఏప్రిల్ 21,మన సాక్షి:**



శంకర్‌పల్లి మండల పరిధిలోని గోపులారం గ్రామంలో మ్యాన్ హెూల్స్ పగిలిపోయి ఉన్నాయి. రాత్రి వేళలో వీధి దీపాలు వెలగడం లేదు. ఇండ్ల ముందు, రోడ్లపైకి చీకట్లో పాములు వస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ సెక్రటరీకి ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని యువకుడు చీర రవికుమార్ యాదవ్ మీడియాకు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో ఉన్న సమస్యలను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. కార్యక్రమంలో చీర సాయి, కుమ్మరి శ్రీకాంత్, కావలి మల్లేష్, బొమ్మే లక్కీ, బొమ్మే సన్నీ, కుంటి రాఘవేందర్, కుంటి ఆనంద్ పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న జగన్మోహన్ రాజు

**రామసముద్రం,ఏప్రిల్ 21,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా సోమవారం వీరబల్లి మండలంలో పర్యటిస్తూ సానిపాయ గ్రామం గ్రామస్తుల ఆహ్వానం మేరకు గంగమ్మ తల్లి అమ్మవారిని టిడిపి నేతలతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అనంతరం జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ఎంతో వైభవంగా ప్రతి సంవత్సరం ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గంగమ్మ జాతరను వైభవంగా నిర్వహిస్తున్నారు గంగమ్మ కృప ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని చమర్తి జగన్మోహన్ రాజు అమ్మవారిని వేడుకున్నారు.తెలుగు దేశం పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు పలుచోట్ల సానిపాయిలోవిందుకు హాజరై ముందుగా వెంకటేష్ బాబు. టిడిపి సీనియర్ నాయకులు జయరాం యాదవ్. నేతి వెంకటరమణ మరియు గ్రామ టిడిపి కమిటీ అధ్యక్షుడు శివ, సూరి పలువురి ఇంటి దగ్గరకు చేరుకొని వారిని ఆత్మీయంగా పలకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది.

# మానవాళికి సోసలిజమే ప్రత్యామ్నాయం

## ప్రజా పోరాటాలతో సమస్యలు పరిష్కారం, మేడేను ఘనంగా నిర్వహించాలి

**మిర్యాలగూడ,ఏప్రిల్ 21, మన సాక్షి:**



మానవాళికి సోసలిజమే ప్రత్యామ్నాయం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కందుకూరి కన్వెన్షన్ లో సీపీఎం నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచలో ఎర్రజెండా కు ఆదరణ పెరుగుతుందని చెప్పారు. పాలకులు, రాజ్యాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున ఎర్రజెండా కు ఆదరిస్తున్నారన్నారు. భవిష్యత్తు ఎర్రజెండాదే అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏజెండా లేకుండా ప్రభుత్వాలు పాలన సాగుస్తున్నారని ఆరోపించారు. సొంత ఏజండాతో ప్రభుత్వాలు నడుపుతున్నారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వాలు మత రాజకీయం చేస్తూ ప్రజలను రెచ్చగొట్టుతున్నారన్నారు. ముస్లింల ఆస్తులను కాజేసేందుకు వక్ఫ్ బోర్డులో సవరణ చట్టం చేసారని ఆరోపించారు.

రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. బీజీపీ పాలిత రాష్టాలలో అమలు చేయలేని సంక్షేమ పథకాలు తెలంగాణ బీజేపీ నాయకులు అధికారం కోసం కలలు కంటూన్నారన్నారు.కేవలం రెచ్చిగొట్టే ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. కానీ ఆ పార్టీ ఏనాడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ ఐన బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయటం లేదన్నారు. ఎర్రజెండా ఒక్కటే నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. భవిష్యత్తు లో బలమైన ప్రజా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మే డే ను వాడ వాడన, గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలని కోరారు. మేడే రోజున మిర్యాలగూడలో జరిగే మహా ప్రదర్శనకు కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయలను కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, గాదె పద్మ, మిర్యాలగూడ మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, వన్, టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, మండల కార్యదర్శులు శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రొండి శ్రీనివాస్, జిల్లా నాయకులు రేమిడల పరుశు రాములు,రాగిరెడ్డి మంగా రెడ్డి, చౌగాని సీతారాములు, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**చింతపల్లి,ఫిబ్రవరి 21,మన సాక్షి:**




ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమమైన విద్య అందిస్తూ అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య అన్నారు.సోమవారం గడియ గౌరారం గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఉపాధ్యాయులు ఆవాస గ్రామాలైన హరిజనాపురం, తుంగపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఘడియ గౌరారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి నీరుడు అంజయ్య హాజరై విద్యార్థులను కలిశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించబడుతుందని ప్రైవేటుకు పాఠశాలకు దీటుగా మెరుగైన విద్య అందుతుందని, ఘడియ గౌరారం పాఠశాలలో గత విద్యాసంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో 9.7 గ్రేడ్ తో చెట్టిమల్ల అంకిత విద్యార్థిని బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిందని వారు తెలియజేశారు. అందుకోసం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు తప్పనిసరిగా పంపించాలని సూచించారు. అదేవిధంగా గత 2 సంవత్సరాల నుండి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కు చందన, మహమూద్, లక్మి ,సాయివర్ధన్ లు ఎంపిక ఐనారని తెలిపారు. ఈ ముందస్తు బడి బాట కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు బి వెంకటేశం,కె. కృష్ణారెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు బి.కృష్ణయ్య, వాణి కుమారి, భాగ్యలక్ష్మి, హేమ,శ్రీలత,సుమలత,సువర్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మమ్మ, కె.శేషు,శ్రీనివాసులు,జ్యోతి, హైమా తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

**కంగ్టి, ఏప్రిల్ 21, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల జమ్గి (బీ) గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ప్రైవేట్ జాబ్ ( రిలయన్స్ మొబైల్ స్టోర్ కొంపల్లి హైదరాబాద్)లో పనిచేస్తున్నాడు బాన్సువాడ రవికుమార్ (30) నెల 17వ తేదీ అతడు నారాయణఖేడ్ కు వెళు తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో తండ్రి బాన్సువాడ భూమయ్య నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని భూమయ్య చెప్పారు.ఆచూకీ తెలిసినవారు. ఈ నెంబర్లకు ఫోన్ చేయండి 9666362025,9515468303,కుటుంబ సభ్యులు తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి



**అర్వపల్లి,ఏప్రిల్ 21,మన సాక్షి:**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కో ఆపరేటివ్ జిల్లా అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిర అన్నారు. సోమవారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం, రామన్నగూడెం, వేల్పుచర్ల, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. జాజిరెడ్డిగూడెం దగ్గరలో యోగానంద లక్ష్మి నరసింహ స్వామి రైతు సొసైటీ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి చెత్తాచెదారం లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులు మధ్య దళారులకు బ్రోకర్లకు ధాన్యాన్ని అమ్మ వద్దని అన్నారు. నిర్వాహకులు తమ సమస్యలను అధికారి దృష్టికి తీసుకొచ్చారు. లారీలు రాకపోవడంతో ఎగుమతులు ఆగుతున్నాయని అన్నారు. వెంట వెంటనే లారీలను పంపిస్తే రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సొసైటీ చైర్మన్ నిమ్మల నిరంజన్ గౌడ్, బొల్లం సైదులు, జేరిపోతుల రాంప్రసాద్, నర్సింగ కృష్ణమూర్తి, మెరుగు మల్లేష్, కుంభం సతీష్, దాసరి బాబురావు ,రైతులు నిర్వాహకులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ సీతా రామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**చింతపల్లి,ఏప్రిల్ 21,మన సాక్షి:**

చింతపల్లి మండల పరిధిలోని మొదల మల్లెపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కూర్మాచల సీతారామచంద్రస్వామి వార్షిక జాతర బ్రహ్మోత్సవ కార్యక్రమాలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. 22న మంగళవారం గుటపై స్వామివారి కళ్యాణ మహోత్సవం 23న స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు 24న ముత్యాలమ్మ అమ్మవారిబోనాలు, సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమాలు, 25న శ్రీ సీతారామచంద్ర మూర్తుల రథోత్సవ కార్యక్రమం భక్తులకు అన్నదాన కార్యక్రమం సాయంకాలం 6 గంటలకు కోలాట భక్త బృందం చే స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు జిల్లా ప్రముఖులు వివిధ పార్టీల ముఖ్య నాయకులు మండల అధికారులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. గ్రామంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై మీ యాదయ్య ఆధ్వర్యంలో తగిన బందోబస్తు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ దేవాలయాల అభివృద్ధికి ఎంతమంది దాతలు ముందుకు వచ్చి ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందజేస్తున్నారు. నాలుగు రోజులు నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు వేలాది మంది భక్తులు హాజరై స్వామి దీవెనలు ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు ఆలయ పూజారి పేర్కొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు



**అర్వపల్లి,ఏప్రిల్ 21,మన సాక్షి:**

క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని దేశం నుండి ఈ వ్యాధిని తరిమి చేసే రోజు దగ్గరలోనే ఉందని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని కాసర్ల పాడిన క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు.20 మంది కి పరీక్షలు నిర్వహించారు, క్షయ వ్యాధి నివారణ మన చేతుల్లోనే ఉందని అన్నారు ఎవరికైనా అనుమానం వస్తే ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. బీపీ షుగర్ తో పాటు 60 సంవత్సరాలు దాటిన వారు పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లలిత, టీ బి నోడల్ పర్సన్ కుంభం వీరయ్య గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్ చుక్కయ్య, గౌతమి హెల్తి అసిస్టెంట్ నాగరాణి, శ్వేత ఆశ కార్యకర్తలు అన్నపూర్ణ సుజాత పాల్గొన్నారు.

# ఆరు నెలలైనా సబ్జెక్టు లేదు.. ఆర్డీఓ కు మంత్రి క్లాస్

**దేవరకొండ, ఏప్రిల్ 21, మనసాక్షి :**

ఆరు నెలలైనా సబ్జెక్ట్ లేదు అంటూ వేదికపై నుంచే ఆర్డిఓపై మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా చందంపేటలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో జరిగింది. నల్లగొండ జిల్లా చందంపేట మండలంలో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి పై రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న పొగిల్లా, చిత్రియాల, చందంపేట, కాసురాజుపల్లి కంబాలపల్లి, ప్రజలు భూ సమస్యల కోసం చందంపేట ఎమ్మార్వో ఆఫీస్, ఆర్డిఓ ఆఫీస్ చుట్టూ ఎన్ని సార్లు తిరిగిన కనీసం అధికారులు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెప్పారు. వెంటనే పక్కన ఉన్న ఆర్డీఓ ను ప్రజలను మీరు ఎందుకు తిప్పించుకుంటున్నారు.. అంటూ భూ సమస్యలు ఎలా పరిష్కరించాలో మీకు తెలవదా..? అంటూ కనీస సబ్జెక్టు లేదంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవరకొండ కు ఆర్డిఓ గా వచ్చి 6 నెలలు అవుతున్న కనీస సబ్జెక్ట్ లేదు.. అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీరియస్ అయ్యారు. ప్రజలలో ఉండి ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు.

# ఈదురుగాలులకు అతలాకుతలమైన విద్యుత్ సరఫరా



**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 21,మన సాక్షి :**

నారాయణపేట పట్టణంలో సోమవారం అకస్మాత్తుగా వీచిన ఈదురు గాలులకు నేలకోరిగిన చేట్లు , విద్యుత్ స్తంభాలు, రోడ్లపై జరిగిన మున్సిపల్ విద్యుత్ ధీపాల స్తంభాలు విరిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం 3:30 గంటలకు ప్రారంభమైన ఈదురు గాలులు ఒక్కసారిగా పెద్ద ఎత్తున ఉరుములు, మోరుపులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఓం వైపు విద్యుత్ జిల్లా అధికారి ఫోన్లో సి.ఎం.డి ఆదేశాల మేరకు వాతావరణం మార్పుల కారణంగా ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే సంబంధిత మండల ఏఈ లు అందుబాటులో ఉండాలని చరవాణిలో స్థానిక ఎస్.ఈ. వెంకటరమణ సమీక్షిస్తున్నారు. అంతలోనే వర్షం ప్రారంభం కావటం క్షణాల్లో జరిగిపోయింది. ఈ ఈదరు గాలులకు కేవలం నారాయణపేట జిల్లా కేంద్రంలో 12 విద్యుత్ స్తంభాలు నేలకోరిగాయి. వాటిని స్థానిక ఎం.ఎన్.పి. డిఈ. శ్రీనివాస్, ఏడిఈ శ్రీనివాస్, ఏఈ. మహేష్ గౌడ్ తోపాటు , పట్టణంలో ఉన్న ఎల్.ఐ. ఎల్.ఎం. ఏ.ఎల్.ఎమ్, జే.ఎల్.ఎం. , ఆర్టిజన్ కార్మికులు సకాలంలో స్పందించి ఒక్కో ఏరియా విద్యుత్ సరఫరా ను పునరుద్ధరణ కు కృషి చేశారు. అరగంట ఈదురు గాలులు ఒక్క ఉదుటున నారాయణపేట జిల్లా ను అంధకారం చేసింది. ప్రజలకు ఎండనుండి ఉపశమనం కలిగింది. కానీ విద్యుత్ సరఫరా అంతరాయం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. నారాయణపేట జిల్లా ఆర్డీవో కార్యాలయం, ఎస్పీ బంగ్లా, నక్క రామయ్య కాలనీ, జడ్పీ కార్యాలయం వెనకాల , సత్యనారాయణ కమాన్, శాతవాహన కాలనీ తదితర ప్రధాన కూడళ్లలో ఈ గాలులకు పోల్స్ పడిపోయాయి. వెంటనే విద్యుత్ సిబ్బంది రంగంలోకి దిగి పనులను పునరుద్ధరణ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్టర్ పోలెమోనీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిలో 'ఈ-కేవైసీ' కష్టాలు

హైదరాబాద్: సాగు భూముల రిజిస్ట్రేషన్ పోర్టల్ భూ భారతిలో దరఖాస్తుల నిమిత్తం మీసేవ కేంద్రాలకు వెళ్తున్న రైతులకు 'ఈ-కేవైసీ' పూర్తికావడం లేదు. వారసత్వ బదిలీ, సమాచార సవరణ, తండ్రి పేరు, లింగం, భూ విస్తీర్ణంలో మార్పులు తదితర వాటికి దరఖాస్తు చేసే వారు ఫీజు చెల్లించాక ఈ-కేవైసీ అడుగుతోంది. ఈ ప్రక్రియలో 'ఎలక్ట్రానిక్ రూపంలో వినియోగదారుడు ఎవరు' అన్న వివరాలను బయోమెట్రిక్ ద్వారా సమర్పించాలి. కానీ, ఆన్‌లైన్‌లో ఆ ఐచ్ఛికం కనిపించడం లేదు. ధరణి పోర్టల్‌లోనూ ఈ-కేవైసీ ఉన్నా సదరు ఐచ్ఛికం తెరుచుకునేది.

లాగిన్ అయితేనే.. కొత్త పోర్టల్లో లావాదేవీలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలుసుకోవాలంటే రైతులు తప్పనిసరిగా లాగిన్ కావాల్సి వస్తోంది. పేరు, ఫోన్ నంబరు నమోదు చేసి ఓటీపీ పొందాలి. దీనిపై అవగాహన లేని రైతులు మీసేవ కేంద్రాలను సంప్రదిస్తున్నారు. అక్కడి నిర్వాహకులు కొంత రుసుము తీసుకొని వారి లాగిన్ ద్వారా కావాల్సిన సమాచారం తెలియజేస్తున్నారు. ధరణిలో లాగిన్ విధానంతోపాటు సాధారణ పద్ధతిలోనూ పోర్టల్‌ను తెరిచి చూసుకునే వీలుండేది.

గ్రామాలు, కమతాల భూమి పటం కూడా ధరణి మాదిరిగా భూ భారతిలో తెరుచుకోవడం లేదు. జిల్లా, మండలం, గ్రామం, సర్వే నంబరు, ఖాతా తదితర వివరాలు నమోదు చేస్తే ఆ గ్రామ భూమిపటంలో వివరాలు కనిపించాల్సి ఉంటుంది. పైలట్ మండలాల్లో పరిశీలన పూర్తయ్యాక కొత్త పోర్టల్‌లో అన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని రెవెన్యూవర్గాలు పేర్కొంటున్నాయి.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ,ఏప్రిల్ 21, మన సాక్షి:**




బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా నలుమూలల 30 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెల సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కోరారు.బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని తెలిపారు.ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు

# అగ్ని ప్రమాదాల్లో మరణాలు.. రాష్ట్రంలో తక్కువే

హైదరాబాద్: పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు.. ఆయా ఘటనల్లో చనిపోయే వారి సంఖ్య.. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణలో తక్కువగానే ఉన్నాయని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాజగోపాలరావు చెప్పారు. అగ్ని ప్రమాదాల నివారణపై పరిశ్రమల యాజమాన్యాలు దృష్టిసారించాలని ఫ్యాక్టరీస్ సంయుక్త చీఫ్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌బాబు సూచించారు. 'ఫ్యాక్టరీలలో అగ్నిప్రమాదాల నివారణ, తగ్గింపు' అంశంపై హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ)లో సోమవారం ఒక రోజు వర్క్‌షాప్ జరిగింది. రాష్ట్రంలోని వివిధ పరిశ్రమల నుంచి సుమారు 360 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో రాజగోపాలరావు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా నివాస- వాణిజ్య సముదాయాలు, హోటళ్లు, సినిమా థియేటర్లు, షాపింగ్ మాల్స్, కోచింగ్ కేంద్రాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాలు, ఫంక్షన్‌హాళ్లలో అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలను వివరించారు. ఈ విషయంలో పొరుగు పరిశ్రమల నుంచి సహాయ సహకారాలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ కారణంగా మంటలు వ్యాపించి ప్రమాదాలు జరిగినప్పుడు.. నివారణ, ఉపశమన పద్ధతులను నిపుణులు ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

# రాజాలా దర్జాగా పోయిరా మామా!



"వన్డే హీరో నువ్వే ఫ్రెండూ.. నీ కోసమే డప్పుల్ సౌండు.. అస్సల్ తగ్గకు అట్నే ఉండు.. మొక్కుతారు కాళ్లు రెండు.. నిన్నే చూస్తున్నాది.. ఊరు మొత్తం దేవుడులాగా" అంటూ హుషారుగా పాడుకుంటూ స్టెప్పేస్తున్నారు హీరో ధనుష్. ఇప్పుడాయన.. కథానాయకుడు నాగార్జున కలిసి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కుబేర'. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్‌రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రష్మిక కథానాయిక. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వంలో భాగంగా ఆదివారం ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు.

"పోయిరా పోయిరా మామా.. అరే రాజాలాగా దర్జాగా పోయిరా మామా" అంటూ సాగిన ఈ మాస్ గీతానికి దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చగా.. భాస్కర భట్ల సాహిత్యమందించారు. హీరో ధనుష్ స్వయంగా ఆలపించారు. శేఖర్ మాస్టర్ నృత్యరీతులు అందించారు. "ఇదొక చక్కటి సోషల్ డ్రామా సినిమా. బలమైన భావోద్వేగాలు, డ్రామా, గ్రాండ్ విజువల్స్‌తో నిండి ఉంటుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి కూర్పు: కార్తీక శ్రీనివాస్, ఛాయాగ్రహణం: నికేత్ బొమ్మి.



# డబ్బింగ్ పనుల్లో శ్రుతి

అందం, అభినయంతో సినీ ప్రియులను ఆకట్టుకుంటున్న కథానాయిక శ్రుతి హాసన్. తాజాగా ఈమె డబ్బింగ్ పనులు మొదలు పెట్టినట్లు సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్టును పంచుకుంది. దీంతో 'కూలీ' చిత్రానికే ఈమె డబ్బింగ్ చెబుతున్నట్లు నెట్టింట్లో వార్తలు వస్తున్నాయి. కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని కళానిధి మారన్ నిర్మించారు. కథానాయకుడు నాగార్జున, శ్రుతి హాసన్, ఉపేంద్ర, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం ఇటీవలే చిత్రీకరణను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# క్లైమాక్స్‌లో శివుణ్ని చూసి ప్రేక్షకులు దండం పెడుతున్నారు!

"ఓదెల 2' నాకు సాధ్యమయ్యే కథ కాదు. ఆ పరమశివుడే దీన్ని నాతో రాయించాడని నమ్ముతున్నా. నా మనసులో ఎప్పటికీ ఉండిపోయే ప్రత్యేక చిత్రమిది" అన్నారు దర్శకుడు సంపత్ నంది. ఆయన సూపర్ విజన్‌లో తమన్నా ప్రధాన పాత్రధారిగా అశోక్ తేజ తెరకెక్కించిన చిత్రమే 'ఓదెల 2'. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. వశిష్ఠ ఎన్ సింహా, హెబ్బా పటేల్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు సంపత్ నంది మాట్లాడుతూ.. "ఆ పరమశివుడు లేకుండా ఈ చిత్రం లేదు. దీంట్లో తమన్నా అద్భుతమైన నటనతో అందర్నీ మెప్పించింది. తన 20ఏళ్ల కెరీర్ ఓవైపు.. ఇందులో తన శివశక్తి పాత్ర ఇంకోవైపు అని అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ చిత్ర క్లైమాక్స్‌లో నంది, శివుడు కనిపించినప్పుడు ప్రేక్షకులు ఎలా ఫీలయ్యారన్నది నాకు ఫోన్ చేసి చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. దీంట్లో సమాధి శిక్ష, సైకిల్ ఎపిసోడ్, ఆఖరి 20నిమిషాల యాక్షన్ సీక్వెన్స్ గురించి అందరూ ప్రత్యేకంగా మాట్లాడుతున్నారు. ఈ మంచిని అందరికీ చెప్పే ప్రయత్నం చేయండి. విడుదలకు ముందే మా సినిమా బ్రేక్ ఈవెన్ అయింది. మాకు ప్రేక్షకుల రూపంలో వచ్చే ప్రతి రూపాయినీ ఆ పరమాత్ముడు ఇచ్చే ప్రసాదంగానే భావిస్తాం" అన్నారు.

# సంపూ - సంతూల అనుబంధం



సంపూర్ణేష్ బాబు 'సోదరా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా మరో హీరోగా నటిస్తున్నాడు. మన్ మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో క్యాన్ ఎంటర్ టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్నదమ్ముల నేపథ్యంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది!!

# శరవేగంగా 'హృదయపూర్వం'



అగ్రతారల సరసన అవకాశాల్ని అందుకుంటూ.. వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది కథానాయిక మాళవిక మోహనన్. ఆమె.. మలయాళ అగ్రకథానాయకుడు మోహన్‌లాల్‌తో కలిసి 'హృదయపూర్వం' అనే సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ పుణెలో జరుగుతున్నట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ఫొటను పంచుకుంది మాళవిక. "రెండు వారాల నుంచి పుణెలో షూటింగ్ చేస్తున్నాం. ఈ ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొవాల్సి వస్తుంది కానీ... చాలా సరదాగా ఉంది. మా 'హృదయపూర్వం' చిత్రబృందం మీ కోసం మునుపెన్నడూ చూడని కొత్త ప్రపంచాన్ని పరిచయం చేయడానికి కష్టపడుతోంది. త్వరలో థియేటర్లలో కలుద్దాం" అని వ్యాఖ్యల్ని జోడించింది. ఫ్యామిలీ డ్రామాగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. త్వరలో ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.

# స్టార్ట్ – కెమెరా – దేవర





మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై నందమూరి కళ్యాణ్ రామ్, నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ రేపటి నుంచి మొదలు కానుంది. సెట్‌లో ఎన్టీఆర్ రేపటి నుంచి అడుగుపెడుతున్నారు. భువన్ గౌడ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతాన్ని సమకూరుస్తుండగా... ప్రొడక్షన్ డిజైనర్‌గా చలపతి వర్క్ చేస్తున్నారు. వీరితో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణఉలు ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనున్నారు. ఎన్టీఆర్ నటించిన వార్–2 ఆగస్టు 14న విడుదల కానుంది. ఎన్టీఆర్–నీల్ చిత్రం 2026లో ప్రేక్షకుల ముందుకు రానుంది!!

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.